www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 10 జులై 2025

5

వైఎస్ఆర్



మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం

ప్రజాశక్తి- కడప అర్బన్

యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని వక్తలు పిలుపునిచ్చారు. ఎస్‌పి ఇ.జి. అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు 'ఈగల్' టీం ఆధ్వర్యంలో నగరంలోని ఫాతిమా వైద్య కళాశాలలో బుధవారం యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమ శాఖ ఏ.డి కృష్ణ కిషోర్, కడప తాలూకా ఎస్ఐ తులసి నాగ ప్రసాద్, ఫాతిమా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైలారేఖ, డాక్టర్ రామ మనోహర్ రెడ్డి, డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అంతేగాక చిన్నచిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

కడపలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు



సార్వత్రిక సమ్మె సక్సెస్

- నిరసనలు, ర్యాలీలు, ఆందోళనల హోరు
- కార్మిక సంఘాల నిరసనలకు సంఘీభావ వెల్లువ

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలకు నిరసనగా ప్రజా సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదమైంది. జిల్లా వ్యాప్తంగా కార్మిక, వామపక్ష ప్రజాసంఘాలైన సిఐటియు, ఎఐటియుసి, ఎఫ్‌టియు బుధవారం పెద్దఎత్తున కడప, అన్నమయ్య జిల్లాల వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. కడప, అన్నమయ్య జిల్లాల్లోని 13 నియోజకవర్గ కేంద్రాల పరిధిలోని 66 మండలాల్లో భారీ నిరసన ర్యాలీలు, ధర్నాలు, మానవహారాలతో కేంద్రం కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలనే నినాదాల్ని హోరెత్తించాయి. కార్మికుల, కర్షక, స్కీమ్‌వర్కర్ల న్యాయమైన ఆకాంక్షలకు బిఎస్‌ఎన్‌ఎల్, ఎల్‌ఐసి, బ్యాంకు, ఉపాధ్యాయ, మున్సిపల్, అంగన్వాడీ, భవన నిర్మాణ రంగ, జిల్లా చిత్రకారుల సంఘం తదితర ఉద్యోగ సంఘాలతో కలిసి సామాన్య ప్రజా నీకం స్వచ్ఛందంగా రోడ్డెక్కడం గమనార్హం.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో సార్వత్రిక సమ్మె జయప్రదమైంది. కేంద్రంలోని బిజెపి సర్కారు తెచ్చిన పారిశ్రామిక, వ్యవసాయ వినాశకర చట్టాలను రద్దు చేయాలని కోరుతూ బుధవారం సిఐటియు, ఎఐటియు, ఎఫ్‌టియు తదితర వామపక్ష కార్మిక, కర్షక సంఘాలు, కేంద్రంలోని కార్మిక సంఘాలు సంయుక్త పిలుపుమేరకు తలపెట్టిన సార్వత్రికసమ్మె భారీ నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, నినాదాలతో హోరెత్తింది. కడప, అన్నమయ్య జిల్లాలోని 13 నియోజకవర్గాల పరిధిలోని 66 మండలాల్లో పెద్దఎత్తున నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు, ఆందోళనలు చేపట్టాయి. కడప నగరంలో కోటిరెడ్డి సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్, సెవెన్ రోడ్స్, పొట్టిశ్రీరాములు సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్ మీదుగా కోటిరెడ్డి సర్కిల్ వరకు భారీ నిరసన ర్యాలీలు నిర్వహించారు. కేంద్రం తెచ్చిన పారిశ్రామిక వినాశకర చట్టాలను ఉపసంహరించుకోవాలని నినదించారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీమా బిల్లుల ప్రవేశపెట్టే ఆలోచనను విరమించుకోవాలని ముందుకు సాగింది. పనిగంటల పెంపు, స్కీమ్ వర్కర్లకు రూ.26 వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కడప జిల్లాలోని బద్వేల్, పోరుమామిళ్ల, పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, ఎర్రగుంట్ల, కమలాపురం, బ్రహ్మంగారిమఠం, ఓబులవారిపల్లి, వేంపల్లి, అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు, మదనపల్లి, పీలేరు, తదితర ప్రాంతాల్లో నిరసనలతో హోంత్తించారు. కడపలో లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ భారీ ర్యాలీలతో హోరెత్తించారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, రాజంపేట పట్టణాలలో లేబం కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ పెద్దఎత్తున మానవహారం, ధర్నాలు, ర్యాలీలు నిర్వహించారు. ఏదేమైనా కేంద్రంలోని కార్మిక సంఘాలు తల పెట్టిన నిరసనలకు కార్మికులు, కర్షకులు, ఉద్యోగ సంఘాల నుంచి పెద్దఎత్తున సంఘీ భావం వెల్లువెత్తడం గమనార్హం. కేంద్రంలోని బిజెపి సర్కారు, కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. **అట్లూరు :** క్రాస్ రోడ్‌లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.చాంద్‌బాషా, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఇ.రమణయ్య మహిళా సంఘంనాయకులు దుర్గమ్మ, స్వప్న, లతా, నాయకులు రవిచంద్ర, గోపయ్య,గంగయ్య, హరి, సుబ్బమ్మ పాల్గొన్నారు. **వేంపల్లె :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, కర్షక విధానాలను మానుకోవాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి తులసిరెడ్డి సంఘీభావం తెలిపి నిరసన చేపట్టారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలోనూ సెక్యూరిటీ గార్డులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బాదుల్లా, రామాంజనేయులు, రహంతుల్లా, బ్రహ్మం, వెంకట రాముడు, చల్లా బాలాజీ, సరస్వతి, శైలజా, ప్రసాద్, ఉత్తన్న, నాగరాజు, బాష, చిన్న పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని పులివెందుల ఆర్‌డిఒ చిన్నయ్యకు కార్మిక సంఘాల నాయకులు కార్మికులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.ఎ. గఫూర్, ఎఐటియుసి నాయకులు వెంకట రాముడు, నాయకులు సుబహాన్, ఇమామ్ భాషా, గంగిరెడ్డి, విశ్వ, అరుణ్ పాల్గొన్నారు. **చాపాడు :** కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మైదుకూరులో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ధనలక్ష్మి, రాహుల్, సిఐటియు నాయకులు, కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **చక్రాయపేట :** సిఐటియు ఆధ్వర్యంలోమండలంలోని అంగన్వాడీలు, విఆర్‌ఎలు తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేశారు. తహశీల్దార్ విజయకుమారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విఆర్‌ఎ మండల అధ్యక్షులు పెద్ద నారాయణ, నాయకులు సావిత్రి, లక్ష్మీదేవి, మరియమ్మ, నరసింహులు, కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రామచంద్ర, వర్కింగ్ ప్రెసిడెంటశివ ప్రసాద్ పాల్గొన్నారు. **బద్వేలు :** సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ నుండి ఆర్‌డిఒ కార్యాలయం వద్దకు వెళ్లి మహా ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయ ఎఒకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శులు కె.శ్రీనివాసులు, కె.నాగేంద్రబాబు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పులి శాంప్రవీణ్ ఇరుపోతు ఓబులేసు, మున్సిపల్ యూనియన్ నాయకులు జయప్రద, కళావతి, శోభ, ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు కొండయ్య పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** సిఐటియు గౌరవ అధ్యక్షులు ఏసుదాసు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిఇఒ కార్యాలయం నుంచి సిఐటియు, అనుబంధ సంఘ నాయకులతో కలిసి భారీ ఎత్తున ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఇన్‌ఛార్జి అధికారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో దాసరి విజయ్, అంగన్వాడీ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీదేవి భాగ్యమ్మ, నాయకులు శేఖర్, అధ్యక్షులు నాగన్న, సహాయ కార్యదర్శి మైకేల్, చెన్నయ్య, చంద్రయుడు, వినయ్, రఫీ, శ్రీనాథ్, మహమ్మద్ హుస్సేన్, షామీర్, చెన్నయ్యే, సుబ్బారాయుడు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం** జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ ఆధ్వర్యంలోమైలవరంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ప్రజాసంఘాల నాయకులు లక్ష్మీనారాయణ, సంజీవరాయుడు, గోరిగే కృష్ణ, నారాయణ పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం:** మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు హరి, సుబ్బమ్మ, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, మండల ఉపాధ్యక్షులు అరవింద్, అంగన్వాడీ నాయకులు మంజుల, ప్రభావతి, అన్నపూర్ణ, లత, చంద్రకళ, భార్గవి, సందీప్, దేవ పాల్గొన్నారు. **ఒంటిమిట్ట :** మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కె.నర్సయ్య, జయలక్షుమ్మ, శకుంతల, మల్లేశ్వరి, నరసింహులు, వెంకటేష్, సాంబయ్య, రైతు సంఘం, పుల్లయ్య వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** నాలుగు లేబర్ కోట్లు రద్దు అయ్యే వరకు మా పోరాటం ఆగదని కార్మిక సంఘం జిల్లా నాయకులు గుర్రం డేవిడ్ రాజ్ అన్నారు. రాజుపాలెం మండలంలోని పిహెచ్‌సి నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేసి అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్, కార్యదర్శి సూర్యనారాయణ, భరత్, ఖలీల్, లక్ష్మీదేవి, సురేష్, జి.రత్నమ్మ, వసుంధర పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విజయ్ కుమార్ సర్కిల్ నుంచి పుట్టపర్తి సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీలో నాయకులు సాల్మన్, చంటి, కోశాధికారి రాఘవ, గురుమూర్తి, శీను, మేరి, బాబు, సుబ్బలక్ష్మి ,సునీత, గీత సువార్త, నాగలక్ష్మి, నరసింహారెడ్డి, కళావతి, నరసింహ, శేఖర్, చెన్నారెడ్డి, వెంకటసుబ్బమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

సమ్మెకు ఎల్ఐసి సిబ్బంది సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి - కడప అర్బన్ ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. అధ్యక్షులు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు నిరసన చేపట్టారు. సమ్మెకు సంఘీభావంగా పర్యాటకశాఖ రిటైర్డ్ డైరెక్టర్ జి.గోపాల్, ఎల్ఐసి పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధీకర్, క్లాస్-1 ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, సలాం, 'లియాఫీ' నాయకులు వెంకటసుబ్బయ్య, నిత్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, ఎపిజిబి ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ప్రసన్న కుమార్, ఎపిజిబి ఆఫీసర్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు అక్బర్ బాషా, శంకర్రావు, వసుప్రద, వారిజా తమ్మ, రాజు, అయ్యవారురెడ్డి, అమీనా పర్వీన్, రత్న కిషోర్, కుమార్, చిన్నయ్య, సాదక్, గౌస్ పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించాలన్న ఆలోచనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆర్‌టిపిపి కార్మికులు, ఉద్యోగులు, ఇంజనీర్లు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.

కార్మిక వ్యతిరేక విధానాలు ప్రతిఘటిస్తాం

- ఐక్య కార్మిక, రైతు, వ్యవసాయ, బ్యాంక్ యూనియన్ నాయకుల హెచ్చరిక

ప్రజాశక్తి - కడప అర్బన్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తామని ఐక్య కార్మిక, రైతు, వ్యవసాయ, బ్యాంక్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. నగరంలోని జియోన్ వ్యాయామ కళాశాల నుంచి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.మనోహర్, ఎల్.నాగసుబ్బారెడ్డి, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు జి.చంద్రశేఖర్, జి.చంద్ర మాట్లాడుతూ బిజెపి 3వ సారి కేంద్రంలో అధికారం చేపట్టిన తరువాత కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌గా అమలు చేస్తే కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతారని పేర్కొన్నారు. బ్రిటిష్ కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న పనిగంటలను బిజెపి రద్దు చేయడం కార్మికులను మోసగించడమేనని చెప్పారు. ఎఐటియుసి రాష్ట్ర నాయకులు రామలింగారెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, యుటియుసి జిల్లా నాయకులు సుబ్బరాయుడు, టియుసిసి జిల్లా జిల్లా నాయకులు జయవర్ధన్, ఎఐసిసిటియు నాయకులు ఓబయ్య, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు రాము, టియుసి జిల్లా నాయకులు రమణయ్య, అంగన్‌వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐ.ఎన్.సుబ్బమ్మ మాట్లాడుతూ 73 షెడ్యూల్‌లోని కార్మికులు మున్సిపల్, అంగన్వాడి, ఆశా, తదితర రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీ నివాసులురెడ్డి, ఎఐటియుసి నగర అధ్యక్షులు సుబ్బరాయుడు, నాయకులు లింగన్న, బ్రహ్మానందరెడ్డి, నాగిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సురేష్, వేణుగోపాల్, భాగ్యలక్ష్మి, నాగేంద్ర, సునీల్, సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి గోపి, నగర అధ్యక్షులు సుంకర రవి, కంచుపాటి శ్రీరాం, సుంకర కిరణ్, మెడికల్ యూనియన్ నాయకులు ఎల్.భాస్కర్, ఏసన్న, బాలాజీ రావు, సుబ్బా రావు, పవన్, దస్తగిరి ఐఎంఎల్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకసుబ్బారెడ్డి, డిపో కార్యదర్శి సుబ్బరాయుడు, అధ్యక్షులు రాఘురామయ్య, కార్మికులు పాల్గొన్నారు.



బద్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు



మైదుకూరులో ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు



ప్రొద్దుటూరులో నిరసన తెలియజేస్తున్న కార్మికులు

మెగా పిటిఎం 2.0కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ నెల 10న నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహణకు విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు సుందరంగా ముస్తాబయ్యాయి. బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రతి పాఠశాల, కళాశాల నుంచి 2 నిమిషాలు వీడియోగ్రఫీ రెండు ఫొటోగ్రాఫ్ లను అప్లోడ్ చేశారు. ఆయా పాఠశాలల్లో కళాశాలలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రముఖులు,మేధావులు హాజరుకానున్నారు. జిల్లా వ్యాప్తంగా 2821 ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో దాదాపు 2.91 లక్షల మంది విద్యార్థులు 13,000 మంది టీచర్లు,152 ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో దాదాపు 32వేలు మంది విద్యార్థులు, 1600 మంది అధ్యాపకులతో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లు పండుగ వాతావరణంలో నిర్వహించనున్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమగ్ర పురోగతి కార్డులను అందిస్తారు. తల్లికి వందనం కాంపిటీషన్స్‌లో బెస్ట్ పర్ఫామెన్స్ చేసిన విద్యార్థులకు ప్రశంసలు అందజేస్తారు. విద్యార్థులు అమ్మ పేరు మీద మొక్కలు నాటుతారు. విద్యార్థులు తల్లికి పాదాభివందనం, తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి తమ మనోభావాలను వెల్లడిస్తారు.

కిషోర్ బూసిపాటికి సన్మానం

ప్రజాశక్తి -కడప అర్బన్



కిషోర్‌ను సన్మానిస్తున్న నాయకులు

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నూతనంగా నియమితులైన సీనియర్ నేత కిషోర్ బూసి పాటికి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో పలువురు పూలమాలతో సత్కరించారు. సోషియల్ వెల్ఫేర్ ఫైనాన్స్ బోర్డు మాజీ చైర్మన్ పులి సునీల్, వైసిపి మాజీ ఎస్‌సిసెల్ ఛైర్మన్ వినోద్ కుమార్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు బాబు, త్యాగరాజు, కమలాపురం మాజీ సర్పంచ్ దానం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కడప జిల్లా నుంచి నియమితులైన మొదటి దళిత నేత కిషోర్ అన్నారు. జిల్లా నేతకు ఇంతటి ప్రాధాన్యతనివ్వడం ద్వారా వైసిపిలో దళితులకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లయ్యిందన్నారు. కడప జిల్లా నేతకు అవకాశం కల్పించడం పట్ల దళిత సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. కిషోర్ బూసిపాటి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో సంయుక్త కార్యదర్శిగా నియమించినందుకు వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి వైద్య విభాగం ఇ.సి.సభ్యులు డాక్టర్ పెంచలయ్య, ఇతర నాయకులు మేసా ప్రసాద్, శ్రీరాములు, లారెన్స్, సంపత్, రమణ, కన్నయ్య, ప్రవీణ్, మహిళా సీనియర్ నాయకురాళ్ళు రత్నకుమారి, ఉపాధ్యక్షులు మల్లీశ్వరి, జ్యోతి, చైతల్య పాల్గొన్నారు.

పేదలకు 'ఉపాధి' పనులు కల్పించాలి

ప్రజాశక్తి-కాశినాయన : గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు భూ పంపిణీ చేయడంతోపాటు ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహశీల్దార్ రవిశంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పోలయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో గతంలో కూలీలకు ఒఆర్ఎస్ ప్యాకెట్లు, టెంటు, మజ్జిగ, తాగునీరు, పటిముట్లు, ఐదు కిలో మీటర్లు దాటితే రాను, పోను ఛార్జీలు, ప్రతి వారమూ పేస్లిప్‌లు ఇచ్చేవారన్నారు. ఇప్పుడు అవన్నీ కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కేయని, తిరిగి అమలులోకి తేవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా అక్కేం గుండ్ల, సావిశెట్టిపల్లె, ఇటుకలపాడు రెవెన్యూ గ్రామాలలో అనర్హులుగా ఉంటూ స్థానికేతరులు ఆక్రమించిన ప్రభుత్వ భూములను వెంటనే రద్దుచేసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం కె.ఎస్. కొట్టాల గ్రామ కార్యదర్శి కిరణ్, కమిటీ సభ్యులు లక్ష్మయ్య, రాజు, జయప్రకాష్ పాల్గొన్నారు.

శిక్షణ పొందిన మధ్యవర్తులకు వర్క్‌షాప్

ప్రజాశక్తి - కడప : శిక్షణ పొందిన మధ్యవర్తులకు (న్యాయవాదులు) ఒక రోజు వర్క్‌షాప్, ఓరియంటేషన్ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ట్రైనర్‌లు మాట్లాడుతూ మధ్యవర్తిత్వ ప్రతిష్టంభనలు, రాజీ ఒప్పందాలను అధిగమించడం, ఆధునిక మధ్యవర్తిత్వ సవాళ్లను నావిగేట్ చేయడం, ప్రతిష్టంభన రకాలు, కేస్ స్టడీస్, గ్రూప్ యాక్టివిటీ, అధునాతన సాధనాలు తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో మిస్ అనూష సక్సేనా, అడ్వకేట్ కం సీనియర్ ట్రైనర్ న్యూఢిల్లీ, మిస్ మీనా కేర్ అడ్వకేట్ కం సోషల్ వర్కర్ కం సీనియర్ ట్రైనర్ మధ్యప్రదేశ్, శిక్షణ పొందిన మధ్యవర్తులు పాల్గొన్నారు.

భారీ స్కోరు సాధించిన కడప జట్టు

ప్రజాశక్తి - కడప : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్ - 19 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో కడప జట్టు భారీ స్కోరు సాధించింది. 9 వికెట్లు నష్టానికి 461 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 93.2 ఓవర్లలో 495 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని ప్రనిల్ రెడ్డి 108, సుదర్శన్ 114, ఆర్థిత్ రెడ్డి 100(నాట్ అవుట్) పరుగులు చేశారు. అనంతపురం జట్టులోని వీరారెడ్డి 4, నవదీప్ 3, సాయి ప్రతాప్‌రెడ్డి రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం రైటింగ్ ప్రారంభించిన అనంతపురం జట్టు 67.0 ఓవర్లలో 250 పరు గులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని వీరారెడ్డి 133, సాత్విక్ 41 పరు గులు చేశారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 15.0 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 74 పరుగులు చేసింది. కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో చిత్తూరు, కర్నూలు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్స్ లో కర్నూలు జట్టు 282 పరుగులు చేసింది. ఒక వికెట్ నష్టానికి 11 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 63.4 ఓవర్లలో 251 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది.

వైసిపి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్‌లోని ఆయన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనతో విసిగి, వేసారిన ప్రజలు 175 స్థానాలకు, 11 స్థానాలు ఇచ్చి ఇంటికి పంపిన ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదని, జగన్ బుద్ధులను, ఆ పార్టీ నాయకులు పునికి పుచ్చుకున్నారని చెప్పారు. బంగారుపాలెం మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లి బీభత్సం సృష్టిస్తే, పోలీసులు లాఠీ ఛార్జ్ చేయరా అని ప్రశ్నించారు. అధిక మద్యం సేవించి ఏమి చేస్తున్నారో వారికి తెలియని పరిస్థితి అన్నారు. జగన్ కార్యకర్తలను బలి తీసుకుంటున్నారని విమర్శించారు. ఉనికి కోసమే జగన్ పరామర్శ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి జరుగుతుంటే, అశాంతిని సృష్టించి ఎలాగైనా అధికారంలోకి రావాలన్నదే జగన్ ఆలోచన అన్నారు. దండు పాళ్యంలా వెళ్లి బంగారుపాలెం మామిడి రైతులను పరామర్శించారని ఆయన మండిపడ్డారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనే మహిళలు కూటమి ప్రభుత్వం పాలనపై సంతృప్తి వ్యక్తపరుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను కలిసి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - బద్వేలు

ఆధునికత, సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యాబోధన చేయాలని డిప్యూటీ డిఇఒ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పూసలవాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఎంఇఒ రఘురామిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల, ఆదర్శప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరం పాఠ్యాంశాలు, బోధనా, అభ్యసనా విధానాలు, పలు మౌళిక మార్పులు, విద్యార్థుల ప్రగతి, నైపుణ్యాలు విద్యా సామర్థ్యాలు పెంపు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై నిర్మాణాత్మక సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాద్రి, ఎంఇఒ రఘురామిరెడ్డి పలు అంశాలపై డిప్యూటి.డిఇఒకు విన్నవించారు.

వరి సాగులో మెలకువలు పాటించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

వరిసాగులో మెలకువలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి ఎస్.వి. సురేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కడప మండల పరిధిలోని పాతకడప, మోడమీద పల్లి గ్రామాలలో బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వరి పొలాలను సందర్శించారు. వరి నారుమళ్లు, ప్రధాన పొలాల్లో రైతులు ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల అన్ని పొలాల్లో నాటిన పైరు ఎండిపోయి మాడు లక్షణాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. నూతన ఆధునిక పద్ధతుల ద్వారా వరి పంట సాగు చేయడం వల్ల అధిక దిగుబడును సాధించవచ్చని పేర్కొన్నారు. కాలిబాటలు తీయడం వల్ల సుడిదోమను నివారించవచ్చును. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-కాశినాయన

గర్భిణులు పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని నర్సాపురం ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పుష్ప పేర్కొన్నారు బుధవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పరీక్షలు నిర్వహించి వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు , పాలు గుడ్డు తీసుకోవాలన్నారు. పండ్లు కూడా ఎక్కువ తీసుకోవాలన్నారు ప్రతినెలా ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతినెలా టీకాలను కచ్చితంగా వేయించుకోవాలన్నారు. ఆకుకూరలు మెండుగా తినాలని ఆమె సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది నిర్మల, చంద్రశేఖర్, గర్భిణులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి 'కూటమి'తోనే సాధ్యం

ప్రజాశక్తి-కాశినాయన

రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని గొంటువారిపల్లె తెలుగు దేశం పార్టీ నాయకుడు కొండా రామ సుబ్బారెడ్డి పేర్కొన్నారు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బద్వేల్ టిడిపి ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి ఆదేశాలు మేరకు బుధవారం మండల పరిధిలోని గొంటువారిపల్లెలో టిడిపి యువనాయకులు కొండా రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గడచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రతి కుటుంబానికి పింఛను, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురుంచి గ్రామస్తులకు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేయబోయే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎంతో మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గొంటువారిపల్లె టిడిపి నాయకులు, కల్లూరి పెద్ద పీరయ్య, గణితం రమేష్ ,కార్యకర్తలు,వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రభుత్వం పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు



సభ్యత్వ నమోదులో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.బాల బయ్యన్న

జెవివిలో భాగస్వాములుకండి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

శాస్త్రీయంగా ఆలోచించాలని, మానవత్వంతో జీవించాలని ఆకాంక్షిస్తూ శాస్త్ర ప్రచారంలో ప్రజలను చైతన్య పరుస్తూ ఉన్న జనవిజ్ఞాన వేదిక (జెవివి)లో భాగస్వాములు కావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయ్యన్న కోరారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబయన్న మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక 38ఏళ్లుగా తెలుగు ప్రజల స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ పనిచేస్తోందని వివరించారు. అనేక రంగాల్లో మనం ఎప్పుడూ ఊహించని ఆవిష్కరణలతో శాస్త్ర విజ్ఞానంతో జెవివి దూసుకెళ్తోందన్నారు. విజ్ఞాన ఫలాలు ప్రజలందరికీ చేరాలని జనవిజ్ఞాన వేదిక ఆకాంక్షిస్తుందన్నారు. తెలుగు ప్రజలలో అతిపెద్ద ప్రజాసైన్స్ ఉద్యమమైన జనవిజ్ఞానవేదికలో సభ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల నాయకులు కెవి సుబ్బయ్య, ఎం రాంప్రసాద్ రెడ్డి, ఎస్ చాంద్ బాషా పాల్గొన్నారు.



పశువులకు టీకా వేస్తున్న డాక్టర్ వాసా శ్రీనివాస

పశువులపై పిచ్చికుక్క దాడి

ప్రజాశక్తి - ముద్దనూరు

తిమ్మాపురం గ్రామంలో మంగళవారం రాత్రి పిచ్చికుక్క స్వైర విహారం చేసి 14 పశువులపై దాడి చేసి కరిచింది. గేదెలు, ఆవులు, దూడలను కరిచి గాయ పరిచింది. కుక్క కాటుకు గురైన పశువులకు రేబిస్ వ్యాధి రాకుండా టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస తెలిపారు. గాయపడిన పశువులకు వైద్యం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుక్క దాడిలో గాయపడిన పశువులు దూడ పిల్లలు పాలు తాగకుండా చూసుకోవాలన్నారు. వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువులను మందలో కాకుండా వేరుగా ఉంచి ఆహారం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మున్సిపాలిటీలోని ధరణి తిమ్మాయపల్లి గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా దిగంబర అవధూత కొండయ్య స్వామి ఆశీస్సులతో గురువారం ఆరు పళ్ల విభాగం ఎడ్లచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గెలిచిన ఎడ్ల యజమానులకు నగదు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.25వేలు, మూడవ బహుమతి రూ.20వేలు, నాల్గవ బహుమతి రూ.15వేలు, 5వ బహుమతి రూ.10వేలు, 6వ బహుమతి రూ.5వేలు అందజేయనున్నట్లు తెలిపారు. అన్నదానం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు ప్రజలను కోరారు.



మిత్రేష్ ఫ్యూయల్స్‌ను ప్రారంభిస్తున్న బిపిసిల్ టెర్రిటరీ మేనేజర్ వేణుగోపాల్

వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

మారుతున్న ఆధునిక సాంకేతికతతోపాటు వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలని బిపిసిఎల్ టెర్రిటరీ మేనేజర్ వేణుగోపాల్ సూచించారు. మండలంలోని నందిపల్లె గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిత్రేష్ ఫ్యూయల్స్ (పెట్రోల్ బంకు)ను బుధవారం ఆయన ప్రారభించారు. అనంతరం వేణుగోపాల్ మాట్లాడుతూ నాణ్యతలో బిపిసిఎల్ ఫ్యూయల్స్ ముందు వరుసలో ఉంటుందన్నారు. పెట్రోల్, డీజిల్ నిమిత్తం వచ్చే వాహనదారుల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో బిపిసిల్ ఇంజనీర్ కేతన్, సేల్స్ ఆఫీసర్ నరేంద్రకూమర్ రెడ్డి, డీలర్ అంబకపల్లె జగదీష్, వేంపల్లె తహశీల్దార్ హరినాథ్‌రెడ్డి, లింగాల తహశీల్దార్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

ప్రజాశక్తి - ఖాజీపేట



విత్తనశుద్ధి గురించి రైతులకు వివరిస్తున్న అధికారులు

ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పక చేయించుకోవాలని వాటి ఫలితాల ఆధారంగా రసాయనిక ఎరువులు వినియోగించాలని వ్యవసాయ అధికారులు సూచించారు. బుధవారం మండల పరిధిలోని మిడుతూరు, భూమయ్యపల్లె గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్త అంకయ్య కుమార్, డిఆర్‌సి వ్యవసాయ అధికారి సుచిత్ర, మండల ఎఒ నాగార్చున రైతులకు తగు సూచనలు చేశారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఇకెవైసి ఈనెల 13 లోపు చేయించుకోవాలన్నారు.

ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపడతాం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని పత్తూరు సమీపంలో కడప-కర్నూలు జాతీయ రహదారి నాగపట్నానికి వెళ్లే మార్గంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తక్షణమే చేపడతామని ఎంపిడిఒ దివిజాసంపతి తెలిపారు. నాగపట్నం గ్రామ సమీపంలోని జాతీయ రహదారి అండర్ పాస్ వద్ద రాకపోకలు సాగించేందుకు వీలుగా మార్గాన్ని బుధవారం పరిశీలించారు. పంచాయతీరాజ్ అధికారి కృష్ణప్రసాద్, స్థానిక టిడిపి నాయకులు రామసుబ్బయ్య, రమేష్ నాయుడుతో కలిసి ప్రమాదాల నివారణ గురించి ఎంపిడిఒ చర్చించారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు త్వరలోనే పనులను ప్రారంభించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.



అండర్ పాస్ వంతెన వద్ద చేపట్టాల్సిన పనులను పరిశీలిస్తున్న అధికారులు

నడిరోడ్డుపై భారీ గుంత

ఇక్కట్లకు గురవుతున్న వాహనదారులు, ప్రజలు - మా పరిధి కాదంటున్న ఆయా శాఖల అధికారులు



పాత బస్టాండ్ వద్ద ప్రమాదకరంగా ఉన్న గుంత

ప్రజాశక్తి - ముద్దనూరు

పాత బస్టాండ్ రోడ్డు పాడైపోయింది. నడిరోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. ఈ రోడ్డు ఏ శాఖ పరిధిలోకి వస్తుందో తెలియక అయోమయ దుస్థితిలో ఉంది. పాడైన రోడ్డు మరమ్మతులకు నోచుకుకుండా అధ్వానంగా ఉంది. ప్రొద్దుటూరు, పులివెందుల, తాడిపత్రి, జమ్మలమడుగు వెళ్లే బస్సులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, శ్రీశైలం వంటి సుదూర ప్రాంతాలకు బస్సులు తిరుగుతుంటాయి. వర్షం కురిసి నీరు నిలిస్తే గుంత కనబడక వాహనదారులు, బస్సు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు నిత్యం రోడ్డుపై తిరుగుతుంటారు. బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్‌లో ఎదురు చూస్తుంటారు. వర్షపు నీరు గుంతలో నిలవడంతో బస్సులు, వాహనాలు తిరిగే సమయంలో నీరు ఎగిరి మీద పడుతున్నాయని ప్రయాణికులు, ప్రజలు వాపోతున్నారు. బస్సుల కోసం ఎదురు చూసే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బైకుపై వెళ్లేవారు గుంత కనిపించక కింద పడిన ఘటనలు ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు. పాత బస్టాండ్‌లోని రోడ్డు ఆర్అండ్‌బి, జాతీయ రహదారి, పంచాయతీ పరిధిలో లేదని సంబంధిత అధికారులు చెప్పడం గమనార్హం. ఏ శాఖ పరిధిలోలేని పాత బస్టాండ్ రోడ్డుకు మరమ్మతులు ఏ శాఖ అధికారులు చెయ్యాలో అర్థం కావడం లేదు. ముద్దనూరు ఆర్అండ్‌బి డిఇ వెంకటరమణను వివరణ కోరగా.. ముద్దనూరు టౌన్ పరిధిలో ఆర్అండ్‌బి సంబంధించి రోడ్లు లేవన్నారు. పాత బస్టాండ్‌లోని రోడ్డు జాతీయ రహదారి పరిధిలోకి రాదని ఎన్‌హెచ్ ఎఇ విశ్వనాధ్ తెలిపారు. మెయిన్ రోడ్డు పంచాయతీ పరిధిలో లేదని కార్యదర్శి లక్ష్మి నరసింహులు అంటున్నారు. ఏశాఖ స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేస్తారో చూడాలి మరి.

గత పాపాలు మాపై రుద్దుతున్నారు : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన పాపాలు మాపై రుద్దుతున్నారని, త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని, ఆర్కిటెక్ యూనివర్సిటీ విద్యార్థులు సమ్మె విరమించి కళాశాలకు వెళ్లాలని శాసన మండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్కిటిక్ యూనివర్సిటీ విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోలేదనడం సమంజసం కాదన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్కిటెక్ యూనివర్సిటీని ప్రారంభించారన్నారు. భవనాలు, సిబ్బంది లేకుండా కళాశాలను ప్రారంభించడం వల్లే ఈ సమస్యలన్నీ వస్తున్నాయన్నారు. జగన్ బామ్మర్ది సురేంద్రనాథ్ రెడ్డి కళ్లల్లో ఆనందం కోసమే యూనివర్సిటీని ఏర్పాటు చేశారన్నారు. సిఒఎ అనుమతులు లేకుండా యూనివర్సిటీ ఎలా ఏర్పాటు చేశారని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సిఒఎ కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. భవనాలు, ఫ్యాకల్టీ, అధ్యాపకులు లేకుండానే యూనివర్సిటీని ప్రారంభించినందున అనుమతులివ్వలేమని తెలిపారన్నారు. విద్యార్థులకు జగన్మోహన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. భవనాలు, సిబ్బందిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని, సిఒఎకు ప్రతిపాదనలు పంపి అనుమతులు తీసుకొస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి రమణారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

పేద విద్యార్థుల అభ్యున్నతే 'వైజిఆర్' లక్ష్యం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

పేద విద్యార్థుల అభ్యున్నతే వైజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ఆ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నంద్యాలంపల్లె గ్రామవాసి ఎర్రనాగు శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ల నుంచి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ప్రోత్సాహం అంది స్తున్నానని తెలిపారు. ఏడాది నుంచి నియోజకవర్గ పరిధిలోని సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, వేంపల్లి, చక్రాయిపేట, పులివెందుల టౌన్, పులివెందుల రూరల్ పరిధి లోని ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ప్రణాళిక రూపొందించామన్నారు. కేవలం సింహాద్రిపురం మండ లానికి పరిమితం కాకుండా నియోజవర్గ వ్యాప్తంగా వైజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు మరింత విస్తరించాలని నిర్ణయించామన్నారు. అందులో భాగంగానే పేద విద్యార్థులకు తమ ట్రస్టు ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం అందిం చనున్నట్లు తెలిపారు. త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధి అవకాశాల కల్పనకు నిరుద్యోగ యువతకు అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. అలాగే ఉన్నత విద్యను పూర్తి చేసి ఉపాధి అవకాశాల్లేని విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. ఈ ఏడాది 22 మంది నిరుద్యోగులకు తమ ట్రస్ట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. భవిష్యత్తులో మరింత మందికి ఉపాధి కల్పించాలన్నదే తమ ట్రస్ట్ లక్ష్యమని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.



వైజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రనాగు శ్రీధర్ రెడ్డి

క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలి



గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీకాంత్

ప్రజాశక్తి - ముద్దనూరు

క్రమం తపప్పక గర్భిణులు వైద్య పరీక్షలు చేయించుకోవాలని పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన నిర్వహించారు. ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ స్త్రీల వ్యాధి నిపుణులు తేజ గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్కానింగ్ చేసి పలు సూచనలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వ్యాయా మం చేస్తే మంచిదన్నారు. ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమని వివరించారు. వైద్యుల సలహాలు పాటించాలన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ జాసన్ రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఫార్మసిస్టు జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు ఉచిత అన్నప్రసాదం

బ్రహ్మంగారిమఠం : ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు ఉచిత అన్న ప్రసాద వితరణ చేశారు. బ్రహ్మంగారి దేవస్థానం ఆధ్వర్యంలో మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భిణుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పౌష్టికాహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ గర్భిణులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయమన్నారు. మఠం ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శంకర్ బాలాజీ సేవా దృక్పథం ఇటీవల కాలంలో మరింత విస్తృత మవడం హర్షణీయమన్నారు. అనంతరం గర్భిణులు, వారి కుటుంబ సభ్యు లు శంకర్ బాలాజీ సేవలను హృదయపూర్వకంగా అభినందించారు. కార్య క్రమంలో టిడిపి మండల యువ నాయకులు పూజ శివ యాదవ్, ఇటుకల శ్రీను, గర్భిణులు, మహిళలు, వైద్య సిబ్బంది, మఠం సిబ్బంది పాల్గొన్నారు.



దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

ఘాటెక్కిన పచ్చిమిర్చి

- మొన్న బస్తా రూ.800, నేడు రూ.3 వేలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నిన్న మొన్నటి వరకు పచ్చి మిరపకాయల బస్తా ధర రూ.500 నుండి రూ.800 వరకు ఉండేది. ఆ ధర బుధవారం అమాంతంగా పెరిగింది. మార్కెట్లో రూ.3000కు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. మిరప రైతుల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. పులివెందుల నియోజకవర్గంలో లింగాల, పులివెందుల, వేముల, తొండూరు మండలాలలో సుమారు 500 ఎకరాల్లో రైతులు మిరప పంటను సాగు చేశారు. ఎకరాకు సుమారు రూ.50 వేలు వరకు పెట్టుబడులు పెట్టామని, పంట ఏప్రిల్ చివరిలో కోతకొచ్చిందని, అప్పటినుంచి జూన్ చివరి వరకు 53 కిలోల బస్తా ధర రూ.500 నుంచి రూ.800 మాత్రమే ఉండేది. ఈనేపథ్యంలో కొంతమంది రైతులు పంటను తొలగించారు. అయితే బుధవారం ఏకంగా బస్తాపై రూ.2,200 అమాంతంగా ధర పలికిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా మిరప రేటు పెరుగుతుందని భావించిన రైతులు పంటను తొలగించకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. వారికి లాభాలు వస్తున్నాయి.



పంచాయతీల పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె :గ్రామ పంచాయతీలపురోగతికి సిబ్బంది సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపిడిఒ కుళాయమ్మ సూచించారు. మండల సభా భవనంలో బుధవారం ఆమె మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగంగా ప్రజల అవసరాలు, ఆధాయ వనరులను గుర్తించాలని సూచించారు. తాగునీరు. డ్రయినేజీ, పరిశుభ్రత వంటి అంశాల పట్ల ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ నిధులను ఉపయోగించుకుని పంచాయతీ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ట్రైనర్లు సిబ్బందికి గ్రామ పంచాయతీల ప్రణాళికపై అవగాహన కల్పించారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ కుళాయమ్మ



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఆర్.శ్రీనివాసరెడ్డి

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

- టిడిపి జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి సూచించారు. స్థానిక నారాయణ పాఠశాలలో బుధవారం మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీనివాసరెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతి రోజూ పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థులకు అనేక పథకాలను ప్రవేశ పెడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదవాలన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. నారాయణ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. విద్యలో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ అధినేత కొట్టే నారాయణరెడ్డి, బాలస్వామిరెడ్డి, శేషారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలి

రాష్ట్రంలోని ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక గండి రోడ్డులో ఉన్న ఇమామ్ నగర్ వీధిలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, రాష్ట్ర టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, పార్టీ సీనియర్ ఎల్‌బిఆర్ భాస్కర్ రెడ్డి, ఐటిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు గోటూరు నాగభూషణం, మండల మైనార్టీ ఉపాధ్యక్షుడు ఇలియాస్, ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్, యాసిన్, రాహుల్, శివ, షరీఫ్, హబీబ్, ఎస్ జీబి జిన్నా, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, వెంకటేష్, చంటి, మాజీ ఎంపిటిసి సంటన్న పాల్గొన్నారు.

ఘనంగా మస్తాన్ స్వామి గ్రామోత్సవం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మస్తాన్ స్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పెద్ద రంగాపురంలో మొహర్రం పర్వదినం పురస్కరించుకుని మంగళవారం రాత్రి ప్రత్యేక అలంకరణ చేసి, మస్తాన్ స్వామిని డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వచ్చి చావిడిలో స్వామిని కొలువు దీర్చారు. బుధవారం ఉదయం నుంచి చావిడి వద్ద చక్కెర చదివింపులు చేశారు. సాయంత్రం మస్తాన్ స్వామిని గ్రామస్థులు అగ్నిగుండంలో ప్రవేశించి గ్రామోత్సవంగా తరలివెళ్లారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

పులివెందుల రూరల్ : త్యాగానికి ప్రత్యేక మొహరం అని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జెండామాను వీధిలో ఆయన మస్తాన్‌వలి పీర్లను సందర్శించారు. సంప్రదాయ పద్ధతిలో మసీదులో మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజలందరికీ మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బొజ్జా మైసూరారెడ్డి, గంగిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, షైక్ గౌస్ బాషా, షైక్ ఫయాజ్, షైక్ బాబువల్లి, షైక్ బావాజీ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడులు

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ ఆధికారి వెంకట కృష్ణారెడ్డి రైతులకు సూచించారు. దేనేపల్లి గ్రామంలో బుధవారం ఎఒ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులతో గ్రామసభ నిర్వహించి వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే వివిధ పథకాలను రైతులకు అవగాహన కల్పించారు. చిరుసంచుల పథకం కింద కంది, జొన్న, రాగి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పంట సాగు చేసే రైతులకు ఉచితంగా బయోమెట్రిక్ పద్ధతిలో డీ క్రిష్ యాప్ ద్వారా పంపిణీ చేస్తామని తెలిపారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు బీమా చేసుకునే అవకాశం ఉందన్నారు. పసల్ బీమాకు సంబంధించిన కరపత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు వెంకట సుబ్బయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ముని భూపాలుడు, రమణయ్య, శ్రీదేవి, యమున, పుష్పావతి, రైతులు పాల్గొన్నారు.



చాపాడు : రైతులకు సూచనలిస్తున్న ఎడిఎ, ఎఒ

చాపాడు : రైతులు ప్రధానమంత్రి పసల్ బీమాను సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు డివిజన్ ఎడిఎ కృష్ణమూర్తి కోరారు. బుధవారం మండల పరిధిలోని సోమాపురం, మొర్రాయపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి దేవి పద్మలత ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను వివరించారు. వరి సాగులో పాటించాల్సిన అంశాలు, బీమా విధివిధానాలు వివరించారు. అన్నదాత సుఖీభవ అర్హుల జాబితాను ప్రదర్శించారు. అర్హత ఉండి జాబితాలో పేరులేని వారు తమ రైతు సేవా కేంద్రంలోని సిబ్బందితో గ్రీవెన్స్‌ని పంపిస్తే నిబంధనలు మేరకు సరి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ మాధవి, పుష్పలత, రైతులు పాల్గొన్నారు.